# జయ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

## 436 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు



విద్యార్థినికి ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందిస్తున్న కనకరాజ్

**అంబత్తూరు**: ఇంజనీరింగ్ విద్యారంగంలో ప్రత్యేకతను చాటుకుంటున్న తిరునిండ్రవూరు జయ ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఇందులో 436 మంది విద్యార్థులను ఆయా ప్రైవేటు సంస్థలు ఎంపిక చేసుకోగా, వారికి ఉద్యోగ నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమం కళాశాల ఆవరణలోనే జరిగింది. జయ విద్యాసంస్థల అధినేత కనకరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందించి శుభాకాంక్షలు తెలిపారు. తిరువళ్లూరు జిల్లా తిరునిండ్రవూరులోని జయ ఇంజనీరింగ్ కళాశాలలో ఇటీవలే శిఖరం అసోసియేట్స్, సదరన్ ల్యాండ్, గ్లోబల్ సర్వీసు, జెరో ఎడ్యుకేషన్, ఫర్నిసింగ్ క్లాస్, వినాయక ఇంటోటెక్, టీఎస్ఎస్ తదితర సంస్థలు విద్యార్థులకు ఇంటర్వ్యూలను నిర్వహించి తమ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నాయి. ఉద్యోగ నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమంలో జయ విద్యాసంస్థల అధినేత కనకరాజ్ మాట్లాడుతూ... తమ కళాశాలల విద్యనభ్యసించిన విద్యార్థులు చదువులు పూర్తికాకముందే ఉన్నత స్థాయి ఉద్యోగాలను పొందడం సంతోషంగా ఉందన్నారు. పలువురు విద్యార్థులు రూ.50 వేల వేతనం అర్హతగా ఉన్న పోస్టులకు ఎంపిక కావడం ఆహ్వానించదగ్గదన్నారు. మరింత మంది మెరుగైన విద్యార్థులను తయారు చేసేందుకు తమకు ఇదొక్క ప్రోత్సాహంగా భావిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్, జయ విద్యా సంస్థల కార్యదర్శి విజయకుమారి, ఉపాధ్యక్షులు నవరాజ్ తదితరులు కూడా పాల్గొన్నారు.